# యంత్రాలకి చింతకాయలు

సంధ్య ఇంకో రెండురోజుల్లో మళ్ళీ అమెరికా వెళ్ళిపోతుందనగా వాళ్ళింటికి వచ్చింది శ్యామల.

సంధ్య నవ్వుతూ అడిగింది, "ఏమిటే! ఇంకా అమెరికా వెళ్ళాలనే భ్రమలోనే వున్నావా? మనసు మార్చుకున్నావా?" అని.

శ్యామల కూడా నవ్వి "ఆ రోజు నువ్వు చెప్పదలుచుకున్నది నువ్వు చెప్పావ్. నాభావాలు నేను చెప్పాను. నువ్వు ఏమీఅనుకోనంటే ఒకటి చెబుతాను. నువ్వు అమెరికా వెళ్ళి అక్కడే వుండిపోయావ్. అక్కడ బాగా లేకపోతే ఏనాడో వెనక్కి వచ్చేసే దానివే కదా. రాలేదు కనుక నీకు అక్కడ బాగానేవుంది అనుకుంటున్నాను. అందుకే గట్టిగా ఆలోచించి. నీ సహాయంతో మేం కూడా అమెరికా వచ్చేద్దామనుకుంటున్నాం" అని, ఒక్క క్షణం ఆగి "ఇలా అంటున్నాని కోపం తెచ్చుకోకు... " అంది సంధ్య చేతిని తన చేతిలోకి తీసుకుని.

ఆమె మాటలకి ముందు కొంచెం నివ్వెరపోయినా వెంటనే తేరుకుని చిరునవ్వులో అంది సంధ్య. "నేను అక్కడ పరిస్థితులు కొన్ని చెప్పాను అంతే. ఆ రోజే చెప్పినట్టుగా, అక్కడికి రావడమా వద్దా అన్నది పూర్తిగా మీ నిర్ణయం. నేను రమ్మని కానీ వద్దని కానీ సలహాలు మాత్రం ఇవ్వను. కాకపోతే అక్కడి జీవితంలో మంచి, చెడుల మీద ఏదన్నా సమాచారం కావాలంటే అడుగు. నాకు తెలిసినంత వరకూ చెబుతాను. ఎందుకంటే, ఇఫ్ యు వాంట్ టు టేక్ ఎ గుడ్ డెసిషన్, యు నీడ్ ఆల్ ది రెలెవెంట్ ఇన్ఫర్మేషన్"

"నాకు ఎంత ఆలోచించినా అక్కడికి వద్దామనే వుంది. ఏం అక్కడ ఈ వయసులో ఎడ్జస్టవటం కష్టమంటావా... "

నవ్వింది సంధ్య "అనను. కాకపోతే ఇక్కడ ఇంటి పనంతా చేసే పనమ్మాయి శాంతమ్మా, బట్టలుతికే బంగారమ్మా, వంట మనిషీ, ఇంటి దగ్గరకే తీసుకు వచ్చే కూరలూ పాలూ పెరుగూ, ఇంటి ముందరే బట్టలకి ఇస్త్రీ పెట్టిచ్చే వెంకటేశ్వర్లూ. ఈ సుఖాలన్నీ వదులుకొని, అక్కడికి వస్తే... నువ్వే ఇల్లు వాక్యూమ్ చేసుకోవాలి, బట్టలుతుక్కోవాలి, ఇస్త్రీ పెట్టుకోవాలి, కూరలకీ పాలకీ షాపింగ్ నువ్వే చేసుకోవాలి... బయట లాన్ మోవింగ్, మొక్కల సంరక్షణ మీరే చేసుకోవాలి"

"ఇక్కడిలా కాదుగా అక్కడ. అన్ని పనులకీ మెషీన్లే వుంటాయి కదా.

చకచకా అన్నీ అవే అయిపోతాయి. వాక్యూమ్ క్లీనర్‌తో పది నిమిషాల్లో ఇల్లంతా క్లీన్ చేసేయవచ్చు. డిష్ వాషర్లో గిన్నెలు పడేస్తే అదే కడిగేస్తుంది. బట్టలుతకాలంటే మన బంగారమ్మలా బండల మీద బాదక్కర్లేదు. వాషింగ్ మెషిన్లో వేస్తే అదే ఉతికేస్తుంది. డ్రైయ్యర్లో వేస్తే అదే ఆరేస్తుంది. షాపింగ్ ఏముంది. సరదాగా అలా కారులో షికారుగా వెళ్ళి, కావలసినవి తెచ్చుకుంటాం. లాన్ మోవింగ్ మనమే చేసుకుంటే కనీసం ఆయనకి పొట్టయినా తగ్గుతుంది. అయినా దానికీ మెషిన్లుంటాయి కదా...."

శ్యామల మాటలకి సంధ్య పడీ పడీ నవ్వింది. "అంటే యంత్రాలకి చింత కాయలు రాల్తాయనా నీ ఉద్దేశ్యం...." అంది నవ్వుతూనే.

శ్యామల కూడా నవ్వింది. నవ్వుతూనే అంది "టెక్నాలజీలో ఎంతో ముందుకు పోయిన దేశం. మరి రాలవంటావా...."

"ఇండియా ఆధ్యాత్మికంగా ముందుకు పోయిన దేశం. ఇండియాలో మంత్రాలకి ఎన్ని చింతకాయలు రాలుతున్నాయో టెక్నాలజీలోఎంతో ముందుకు పోయిన ఆ దేశంలో యంత్రాలకి సరిగ్గా అన్నే చింతకాయలు రాలుతున్నాయి" అని ఒక్క క్షణం ఆగి, నవ్వుతూమళ్ళీ అంది "ఇది నీకు తెలుసా! చింతకాయలంటే ఏమిటో కూడా తెలీదు అసలు సిసలు అమెరికన్లకి!"

"నువ్వు ఏదో మాటలు మార్చి చెబుతున్నావు కానీ నేను చెప్పింది నిజం కాదంటావా?" అడిగింది శ్యామల.

"కాదు. అవును. దూరపు కొండలు నునుపు అంటారే... సరిగ్గా అదే... "

"నువ్వు మళ్ళీ మాట మారుస్తున్నావ్. సూటిగా చెప్పటం లేదు"

"సూటిగా చెప్పటానికి నీ ప్రశ్నకి జవాబుకూడా సూటిగా లేదు కనుక. నువ్వు ఏ కోణంనించి చూస్తున్నావన్న దాన్నిబట్టి వుంటుంది ఆ జవాబు. ఉదాహరణకి అన్నిటికీ యంత్రాలున్నా, వాటితో పని చేయించుకోటానికి కూడా చాల పని వుంటుంది. ఆ పనుల కోసం దశావతారాలు ఎత్తాలి నేను. బట్టలుతికే బంగారమ్మ అవతారం ఎత్తి, ప్రతి వారం వాషింగ్‌కీ, డ్రైయ్యింగ్‌కీ రెండు గంటల పైన పని చేస్తాను. మా ఆయనవి ఏవో కొన్ని బిజినెస్ డ్రెస్సులు డ్రై క్లీనింగ్‌కి వేసినా ప్రతి వారం ఇస్త్రీ కొన్ని గంటల పని. అప్పుడు వెంకటేశ్వర్లు అవతారం ఎత్తుతాను. నడుములు పట్టుకుపోతాయి. రోజూ రాత్రి పూట, ముఖ్యంగా ఆఫీసులో ఎనిమిది గంటలు పనిచేసి ట్రాఫిక్‌లో నలభై అయిదు నిమిషాలు డ్రైవ్ చేసి ఇంటికి వచ్చి నేనే వంట మనిషి అవతారం ఎత్తాలి. అమెరికన్లలాగా ఏదో శాండ్‌విచ్, ఆయనకీ పిల్లలకీ పడదు మరి. కూరా, పప్పు, పులుసూ వండుకొని తినేటప్పటికీ నీరసం వచ్చేస్తుంది. అదవగానే మళ్ళీ పనిమనిషి శాంతమ్మ అవతారం ఎత్తాలి. గిన్నెలు డిష్ వాషర్లో వేసే ముందూ, తరువాతా చాల పని వుంటుంది. ముఖ్యంగా నూనెతోనూ, పోపుతోనూ వంటలు చేసినప్పుడు జిడ్డు ఒక పట్టాన పోదు. అందుకని ముందు మనం ఆ జిడ్డుని కాస్త వదిలించాకనే ఆ డిష్ వాషర్‌లో వేయటం. అలాగే ముందూవెనకా ఆ సద్దుళ్ళు ఇంకో అరగంట మన సమయం తినేస్తాయి. నాలుగు రోజులకోసారి

వాక్యూమ్ చేసేటప్పుడు మళ్ళీ శాంతమ్మ అవతారం ఎత్తాలి. అసలే మ తస్థుల ఇల్లేమో, మెట్ల మీద కూడా వాక్యూమ్ చేయాలంటే, రెండు గం పడుతుంది. ఇక లాన్ మోవింగ్. అదో పెద్ద ప్రాజెక్ట్. మా ఆయన తోట అవతారం ఎత్తి ఎడ్జి కటింగూ లాన్ మోవింగూ రెండుమూడు గంటల ప డ్రైవ్వేలో పడ్డ గడ్డి తుంపులన్నీ నేనే ఊడవాలి. మేమింకా టెక్సాస్‌లో కాబట్టి చలికాలంలో స్నో, ఐస్‌ల గొడవ లేదు. అదే ఏ న్యూయార్క్‌లో బర్గ్‌లో వుంటే ప్రతిరోజూ అదో అరగంట పని. అక్కడ మన డ్రైవ్వేలోని బయటికి తీసి, ఆఫీసుకి పోవాలంటే మరి ఆ మంచుని శుభ్రం చేయక తప్ప న్నీ నిన్ను భయపెట్టటానికి చెప్పటం లేదు. అక్కడి జీవితం ఎలావుందో చె

"అంత కష్టపడి పనిచేసినా, ఇంట్లో ఎండాకాలం ఎయిర్ కండిష లం హీటర్ వేసుకుని హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చు కదా..."

నవ్వింది సంధ్య. "వచ్చు. అంత పనీ చేశాక ఏ నడుం నెప్పి, త రాకపోతే హాయిగా నిద్రపోవచ్చు..." అంది.

కొంచెం ఆలోచనలో పడింది శ్యామల. ఒక్కక్షణం ఆగి మళ్ళీ "ఇవన్నీ మనమే ఎందుకు చేసుకోవాలి? మనుషుల్ని పెట్టుకోవచ్చు కదా

"పెట్టుకోవచ్చు. మన నెలసరి సంపాదన చాల ఎక్కువగా వుంటే చేయవచ్చు. పనమ్మాయి వచ్చి ఇల్లు వాక్యూమింగ్ చేసినందుకు, కనీస డాలర్లవుతాయి. అలా నెలకి ఎన్నిసార్లని పెట్టుకుంటాం? అలాగే లాన్ చేయటానికీ పిచ్చిగడ్డి పీకటానికీ కనీసం ముప్పైనించీ వంద డాలర్ల దాకా టారు. అలా నెలకి రెండుసార్లయినా చేయించాలి. ఈ ఖర్చులన్నీ భరి చాలకష్టం. ఇంకో విషయం. అమెరికన్లు చాలమంది అన్ని పనులూ వాళ్ళే టారు. ఇల్లు పైంటిగ్ చేయటంతో సహా. మా ఇంటి పక్క జాన్ తనొక్క వెనకాల పాటియోలో పందిరి వేసుకున్నాడు. వాళ్ళని చూసి మనమూ చేస్తే అదింకొక వరహావతారం. అమెరికాలో సెటిలయిపోయిన మనవాళ్ మంది ఇలాటివాటికి అలవాటు పడిపోవటమో డబ్బుకి ఖాతరు చేయక చేస్తారు. కానీ కొన్నాళ్ళల్లో తిరిగి ఇండియా వెళ్ళిపోవాలనుకునే వాళ్ళు ఖర్చు పెట్టే ప్రతి డాలర్నీ రూపాయల్లో లెఖ్ఖ పెట్టుకుంటారు. అలాటప అవతారాలన్నీ ఎత్తక తప్పదు మరి!"

శ్యామల ఆలోచనలో పడి మాట్లాడలేదు.

"ఇండియాలో కూడా ఇప్పుడు వాషింగ్ మెషిన్లూ, డ్రైయ్యర్ల వస్తున్నాయి కదా... ఆ మెషీన్లతో పాటూ పనిమనుషులు కూడా అందు నే వున్నారు. మరి ఆ చింతకాయలు ఇక్కడ యంత్రాలకి రాలవంటావా అడిగింది సంధ్య.

శ్యామల ఇంకా ఆలోచిస్తూనే వుంది, దొడ్లో చింత చెట్టుకి వేలా చింతకాయల్ని చూస్తూ.

* * *